**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 24 జూలై, 2020.**

**సీనియర్ కమ్యూనిస్టు, స్వాతంత్ర్య సమరయోధులు రామదాసు మృతి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం**

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీకి తొలినాళ్ళలో గన్నవరం తాలూకా కార్యదర్శిగా పని చేసిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కామ్రేడ్ వీరపనేని రామదాసు (101) నేటి తెల్లవారుజామున ములుగు (పాత వరంగల్) జిల్లా, గోవిందరావు పేటలో కనుమూశారు. ఆయన మృతిపట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపాన్ని ప్రకటిస్తోంది. ఆయన మృతి పార్టీకి తీరని లోటు. కామ్రేడ్ రామదాసు పుచ్చలపల్లి సుందరయ్య గారికి సన్నిహితులుగా ఉండేవారు. ఆనాడు గన్నవరం ప్రాంతంలో జరిగిన రైతాంగ, ప్రజా ఉద్యమాలన్నిటిలోను ప్రముఖ పాత్ర వహించారు. ఇక్కడి నుండి వరంగల్ ప్రాంతానికి వెళ్ళాక కూడా అక్కడ పార్టీ నాయకులతో సంబంధాలేర్పరచుకొని, తుది క్షణం వరకూ పార్టీ అభివృద్ధికి తోడ్పడ్డారు. కామ్రేడ్ వీరపనేని రామదాసుది గన్నవరం తాలూకా (నేటి ఉంగుటూరు మండలం) లోని కొయ్యగూరపాడు స్వగ్రామం. మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించారు. యువకునిగా క్విట్ ఇండియా ఉ ద్యమంలో పాల్గొన్న రామదాసు, బళ్ళారిలో 2 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి నేరుగా ఇంటికి తిరిగి వచ్చారు. జైలులోనే పార్టీ సభ్యులైన రామదాసు, జైలు కమిటీ సిఫారసుతో 1945లో తేలప్రోలు గ్రామంలో జరిగిన సభ్యుల జనరల్ బాడీ మీటింగులో పార్టీ సభ్యులుగా తీసుకోబడ్డారు. తరువాత కొన్నాళ్లకు తాలూకా కమిటీ సభ్యునిగా, కార్యదర్శి వర్గ సభ్యునిగా తీసుకోబడ్డారు. 1951 నుండి 1960 వరకు తాలూకా పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. రామదాసు 1948-49 సంవత్సరాలలో కొరియర్ గా పనిచేశారు. నాడు తీవ్రమైన నిర్బంధాన్ని, పోలీసు దాడులను ఎదుర్కొన్నారు. జొన్న పాడు కేసులో ఇరికించబడి, 16 రోజులపాటు గుడివాడలో పళనియప్పన్ క్యాంపులో చిత్రహింసలకు గురయ్యారు. 16 నెలలు జైలు శిక్ష అనుభవించారు. అనేకసార్లు మలబార్ పోలీసులు వారి ఇంటిపై దాడి చేసి ధాన్యంతో సహా ఇల్లంతా నాశనం చేశారు. అయినా వీటన్నిటిని తట్టుకుంటూ గన్నవరం ప్రాంతంలోని బుడమేరు ముంపు లాంటి తీవ్రమైన రైతాంగ సమస్యలు, పేదల సమస్యలపై పోరాడారు. ఈ స్ఫూర్తితోనే తమ కమారులిద్దరికీ నాటి అంతర్జాతీయ, జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నేతలుగా ఉన్న కశ్చెవ్, డాంగ్ పేర్లు పెట్టుకున్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలనంతరం సిపియం వైపు మొగ్గి, తుది దాకా పార్టీలో కొనసాగారు. కామ్రేడ్ రామదాసు సతీమణి ఈనెల 18న 91 సంవత్సరాల వయస్సులో చనిపోయారు. రామదాసు కుటుంబ సభ్యులకు సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి